షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 18 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

# నిరుపేదలకు సాయం!



- వారిని గుర్తించే పనిలో సర్కార్
- భూమిలేని నిరుపేదలకు 12 వేల ఆర్థిక సాయం
- రెండు విడతలుగా ఇచ్చే సాయం తొలి దఫా నిధులు ఆరు వేల రూపాయలను ఈ నెల 28న విడుదల
- కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 28ని నిధుల విడుదలకు ముహూర్తంగా ఎంచుకున్నారు
- అసెంబ్లి సమావేశాల్లో ఈ పథకంపై ప్రభుత్వం క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది
- ఈ ఏడాది మొదట్లోనే ఈ పథకంపై ప్రభుత్వం ప్రకటన చేసింది.

హైదరాబాద్

తెలంగాణలో భూమిలేని నిరుపేదలకు 12 వేల ఆర్థిక సాయం ఇవ్వబోతున్నట్టు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించింది. రెండు విడతలుగా ఇచ్చే సాయం తొలి దఫా నిధులు ఆరు వేల రూపాయలను ఈ నెల 28న విడుదల చేయనున్నారు. కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 28ని నిధుల విడుదలకు ముహూర్తంగా ఎంచుకున్నారు. భూమి ఉన్న రైతులకు ఇప్పటికే ఏటా 12 వేల రూపాయాలను ప్రభుత్వం ఇస్తోంది. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఆ ప్రక్రియకు బ్రేక్ పడింది. దీన్ని సంక్రాంతి నుంచి ఇస్తామంటూ ప్రభుత్వం చెబుతోంది. అంత కంటే ముందు భూమి లేని రైతులకు సాయం చేయాలని భావిస్తోంది. అయితే అర్హుల ఎంపిక చేస్తారు. ఎన్ని కోట్లు ఖర్చు కానుందనే చర్చ మొదలైంది. అసెంబ్లీ సమావేశాల్లో ఈ పథకంపై ప్రభుత్వం క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది. ఈ ఏడాది మొదట్లోనే ఈ పథకంపై ప్రభుత్వం ప్రకటన చేసింది. ఇప్పుడు అమలు చేసేందుకు కసరత్తు చేస్తోంది. అర్హులను ఎలా ఎంపిక చేస్తారు. అర్హులు ఎవరు.. ఎంతమందికి ఈ నిధులు అందజేస్తారనే వివరాలు సభలో ప్రకటించే ఛాన్స్ ఉందని టాక్ నడుస్తోంది. తెలంగాణలో భూమి లేని పేదలను గుర్తించేందుకు ఎలాంటి సర్వే ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టలేదు. పదేళ్లుగా చాలా రకాల సర్వేలు ప్రకటించినప్పటికీ ఈ భూమి లేని నిరుపేదల విషయంలో ఎలాంటి లెక్కలు లేవని తెలుస్తోంది. ఈ మధ్య ప్రభుత్వం - మిగతా3లో



### ఈ నెల 19న కాంగ్రెస్ ఎంపీలతో రాహుల్‌గాంధీ భేటీ

- పార్లమెంట్ హౌస్ అన్నెక్సీలో ఈ భేటీ
- వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు, రైతులకు కనీస మద్దతు ధర, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం తదితర అంశాలపై పార్లమెంటులో అనుసరించాల్సిన విధానంపై చర్చ
- రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పార్లమెంట్ ఉభయసభల్లో రాజ్యాంగంపై చర్చ




### జేపీసీకి వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు

- సాధారణ మెజారిటీతో లోక్‌సభ అనుమతి
- జేపీసీకి వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు..
- సాధారణ మెజారిటీతో లోక్‌సభ అనుమతి
- బిల్లును జేపీసీకి పంపడంపై లోక్‌సభలో ఓటింగ్ నిర్వహించగా అనుకూలంగా 220 ఓట్లు, వ్యతిరేకంగా 149 ఓట్లు
- ఆ ప్రతిపాదనపై ఓటింగ్ నిర్వహించగా మెజారిటీ సభ్యులు అనుకూలంగా ఓటు

# కేటీఆర్ చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదు



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామావు చేసింది పెద్ద తప్పు
- కేటీఆర్ ఏడేండ్ల వరకు జైల్లోనే ఉండాల్సి వస్తుంది
- కేటీఆర్‌కు బెయిల్ రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మొక్కుతున్నారు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శబరిమల వెళ్ళటానికి నల్ల దుస్తులు ధరించినట్లుంది
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల దుస్తులు ధరించి అసెంబ్లీకి రావటంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద చిట్ చాట్‌గా మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారాక రామావు చేసింది పెద్ద తప్పు అని, ఆయన జైలుకు వెళ్ళక తప్పదని అన్నారు. కేటీఆర్ ఏడేండ్ల వరకు జైల్లోనే ఉండాల్సి వస్తుందని, ఆయన చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదని మంత్రి అన్నారు. కేటీఆర్‌కు బెయిల్ రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మొక్కుతున్నారని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శబరిమల వెళ్ళటానికి నల్ల దుస్తులు ధరించినట్లుందని మంత్రి కోమటిరెడ్డి ఎద్దేవా - మిగతా3లో




### సావర్కర్‌ను కాంగ్రెస్ విమర్శించవద్దు

- బీజేపీ, కాంగ్రెస్‌లకు ఠాకరే కీలక సూచన
- సావర్కర్ కు భారతరత్న ఇవ్వాలన్న ఠాకరే
- నెహ్రూను బీజేపీ విమర్శించవద్దని హితవు

# అసెంబ్లీలో అప్పులపై రగడ

- నేతల మధ్య మాటల యుద్ధం
- ఎఫ్ఆర్‌బీఎమ్ రుణాలపై సభలో రగడ
- గోరంతను కొండత చేసి గ్లోబల్స్ ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని హరీష్
- "అప్పులపై చర్చకు మేం సిద్ధం.. బీఆర్ఎస్ సిద్ధమా?" భట్టి సవాల్
- నల్లచొక్కాలతో అసెంబ్లీకి బీఆర్ఎస్...
- ఎలాంటి చర్చ లేకుండానే మూడు బిల్లులకు శాసనసభ ఆమోదం




హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్టుగా పరిస్థితి మారిపోయింది. అప్పులపై అధికార, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. ఎఫ్ఆర్‌బీఎమ్ రుణాలపై సభలో రగడ చోటు చేసుకుంది. మంగళవారం ఉదయం అసెంబ్లీ మొదలవగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్‌బీఎమ్ రుణాలపై మాజీ మంత్రి హరీష్ రావు అడిగిన ప్రశ్నకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 2024 నవంబర్ వరకు ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిన రుణాలు రూ.51,200 కోట్లు అని భట్టి తెలిపారు. అయితే భట్టి విక్రమార్క వ్యాఖ్యలపై హరీష్‌రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల అప్పు ఉందనేది అవాస్తవమన్నారు. రూ.51 వేల కోట్ల అప్పు చేశామని ఒప్పుకున్నారన్నారు. ఇవాళ మరో రూ.3 వేల కోట్ల అప్పు తీసుకున్నారని.. ఒక్క ఏడాదిలో లక్షా 27వేల కోట్ల అప్పులు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో రూ.4 లక్షల కోట్ల అప్పులు - మిగతా3లో



### మెట్ పల్లి మార్కెట్ ఏరియాలో ఎండి అన్వర్ ఇంట్లో పిడిఎస్ బియ్యం పట్టివేత

షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి డిసెంబర్ 17

మెట్ పల్లి పట్టణంలోని మార్కెట్ ఏరియాలో ఎండి అన్వర్ అనే వ్యక్తి ఇంటిలో 15 క్వింటాల్ ల పిడిఎస్ బియ్యం ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా తన ఇంటిలో ఉంచగా సమాచారం అందుకున్న సీఐ నిరంజన్ రెడ్డి పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని బియ్యాన్ని నిలువ ఉంచిన ఎండి అన్వర్ ను పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి తదుపరి చర్యల నిమిత్తం అట్టి వ్యక్తి పై మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్ కేసు నమోదు చేసి పీడీఎస్ రైస్ ను సివిల్ సప్లయ్ అధికారులకు అప్పజెప్పారు



# డాలర్ మెడోస్ కి ప్రత్యామ్నాయ దారి చూపాలి

**ధర్నాకు దిగిన కాలనీవాసులు**

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి డిసెంబరు 17:** బౌరంపేట్ లోని డాలర్ మెడోస్ కాలనీ రోడ్డును ఒక్కసారిగా సబ్ స్టేషన్ అధికారులు మూసి వేయడం తో కాలనీ వాసులు ధర్నాకు దిగారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ పరిధిలోని బౌరంపేట్ డాలర్ మిడోస్ లో సుమారు 250 కుటుంబాలు గత 17 సంవత్సరాల నుండి ఇక్కడ నివసిస్తున్నాయి డాలర్ మెడోస్ కాలనీ లోపలికి వెళ్లడానికి గవర్నమెంట్ రోడ్డు ఉందని ఆ దారి గుండా వెళ్లే వాళ్ళమని చెప్పారు. ఈ రోడ్డు గ్రామ పంచాయతీ ప్రకారం 1984 వీరికి తీర్మానం చేసి రోడ్డు ఇచ్చారు. 2016 సంవత్సరంలో హౌసింగ్ బోర్డ్ వారు 8 ఎకరాల స్థలం కరెంట్ డిపార్ట్ మెంట్ కు ఇచ్చేశారన్నారు. ఆ ఎనిమిది ఎకరాల మధ్యలో నుండి రోడ్డు ఉండడంతో ఎలక్ట్రిక్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ మరియు కాలనీ వాసులు మధ్యలో ఒప్పందం రాసుకున్నారు. దీనికి బదులు మీకు ప్రత్యామ్నాయ రోడ్డు చూపిస్తామని చెప్పారు. 2016 నుంచి ఇప్పటి వరకు ఎలాంటి రోడ్డు చూపెట్టలేదని మాకు కచ్చితంగా రోడ్డు చూపెట్టాలని ఈరోజు డాలర్ మెడోస్ కాలనీవాసులు ధర్నా చేశారు. ఈ విషయంపై నాలుగు సార్లు కలెక్టర్ ని ఆర్డిఓ ని మున్సిపల్ కమిషనర్ ని అందరినీ కలిసినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని కాలనీవాసులు అన్నారు. ఇది ఇలా ఉండగా రెండు రోజుల క్రితం విద్యుత్తు అధికారులు కాలనీ రోడ్డు ముసి వేశారు దీంతో ఆందోళన వ్యక్తం చేసిన కాలనీ ప్రజలు ధర్నా చేపట్టి ఆందోళనకు దిగారు. హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉన్న స్థలం నుండి తమకు రోడ్డు ఇవ్వాలని ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాకు ప్రత్యేక రోడ్డు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాలర్ మెడోస్ కాలనీవాసులు పాల్గొన్నారు.




# అవినీతి అక్రమాలకు భూ కబ్జాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

**ఎం సిపిఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి డిసెంబరు 17:** సమాజంలో పెరిగిపోతున్న అవినీతి అక్రమాలకు ప్రభుత్వ భూముల కబ్జాలకు వ్యతిరేకంగా పేదలను సమీకరించి యువత పోరాడాలని ఎం సిపిఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఎం సీపీఐ (యు) ఆధ్వర్యంలో పట్టణ యూత్ సమావేశం బాధ్యులు బండారి మల్లేష్ అధ్యక్షతన నర్సంపేట లోని ఓంకార్ భవన్ లో నిర్వహించారు ముఖ్య అతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పెరిగిన జనాభాకు అనుగుణంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన పాలకులు పెట్టుబడి దారి వర్గాల కనుసన్నల్లో పనిచేస్తున్నారన్నారు. అంతేగాక పాశ్చాత్య సంస్కృతిని పెంపొందిస్తూ విచ్చలవిడిగా మత్తు పానీయాలను డ్రగ్స్ అశ్లీల చిత్రాలను ప్రోత్సహిస్తూ యువతను తప్పుదోవ పట్టిస్తూ చెడు వ్యసనాల వైపు మళ్లిస్తున్నారని విమర్శించారు. ఈ క్రమంలో యువత శక్తి మొత్తం నిర్వీర్యం అవుతున్నదని మరో వైపు అర్హులైన ప్రజలకు చెందాల్సిన ప్రభుత్వ అసైన్డ్ భూములను అంగ అర్థ బలం కలిగిన వ్యక్తులు ప్రభుత్వ అండదండలతో ఆక్రమించుకొని యదేచ్ఛగా అమ్మకాలు కొనుగోలు చేపడుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నిలువ నీడ లేక పేదలు ఇంటి స్థలాలు ఇండ్ల కోసం ఎదురు చూస్తుంటే విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేసి కోట్లు గడిస్తున్న వారికే ప్రభుత్వ యంత్రాంగం అండగా నిలుస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ భూముల రక్షణకు యువతలో చేతన నింపేందుకు ప్రభుత్వ ఆస్తుల రక్షణకు పోరాటాలను నిర్మించాలని అందులో యువత ముందు పీఠాన నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ నాయకులు ఈర్ల రాజు కసుబాల సతీష్ బెజ్జంకి రాజేష్ గడ్డం పవన్ కళ్యాణ్ రతన్ కుమార్ రాజు కుక్కల కార్తీక్ యాకయ్య రాజేష్ బాబా అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## కేజ్ వీల్ ట్రాక్టర్లు రోడ్ల పైకి వస్తే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తాం

**: తహసిల్దార్ వీర్ సింగ్**

**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి డిసెంబర్ 17:** తారు రోడ్లపై కేజీ వీల్స్ ట్రాక్టర్లను నడపటంతో రోడ్లు దెబ్బతింటాయని ఈ నేపథ్యంలో రోడ్ల రక్షణకు కేజీ వీల్స్ కు ఇనుప పట్టీలను ఉపయోగించాలని అలా కాకుండా కేజీ వీల్స్ తో ట్రాక్టర్లను రోడ్లపై నడిపితే అట్టి వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు యజమానిపై కేసులు నమోదు చేస్తామని మల్లాపూర్ తహసిల్దార్ వీర్ సింగ్ డ్రైవర్లకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రబీ సీజన్ లో పంట పొలాలకు దుక్కి దున్నడానికి ఉపయోగించే కేజీ వీల్స్ ట్రాక్టర్లను రోడ్లపై నడపడం నిషేధించడం జరిగిందని కావున ట్రాక్టర్ డ్రైవర్లు నిబంధనలను పాటించి రోడ్ల భద్రతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి డిసెంబర్ 17:** జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మండల పర్యటనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించి ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను మంగళవారం మండలంలోని సాతారం గ్రామంలో పలు వార్డుల్లో ఇళ్లు లేని నిరుపేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను తనిఖీ చేశారు. యాప్ ద్వారా సర్వే చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలకు ఇళ్లను అందజేసే లక్ష్యంతో సర్వే చేయాలని తెలిపారు. జిల్లాలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజా పాలన దరఖాస్తు ఆధారంగా నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం లబ్ధిదారుల యొక్క వివరాలను యాప్ ద్వారా పొందుపరుస్తున్న వివరాల నమోదు, ల్యాండ్ డాక్యుమెంట్లు ప్లాటును స్వయంగా పరిశీలించి వివరాల నమోదు వేగవంతంగా చేయాలని ఆదేశించారు. ఆయన వెంట మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్, హౌసింగ్ ఇఇ రాజేశ్వర్, ఈఈపిఆర్ అబ్దుల్ రెహమాన్, తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయితీ నోటీసు బోర్డులపై ఓటర్ లిస్ట్ జాబితా ప్రదర్శన

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి డిసెంబరు 17:** అడ్డ గూడూరు మండలం లోని అన్ని గ్రామాల్లోని అన్ని వార్డులో ఉన్న ఓటరు లిస్టు జాబితాను ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ప్రదర్శించడం జరిగిందని అడ్డ గూడూరు ఎంపీడీవో శంకరయ్య పత్రికా ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రేమలత ఏపీవో రవీందర్ పంచాయతీ కార్యదర్శి నరేష్, జూనియర్ అసిస్టెంట్ లు ఎల్లయ్య స్వామి సిబ్బంది సతీష్ పాల్గొన్నారు



## బాలాజీ హిల్స్ లో పార్కు గోడ నిర్మాణ పనులను ప్రారంభించిన మేయర్ తోటకూర అజయ్ యాదవ్



**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి డిసెంబరు 17:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 21 వ డివిజన్ పరిధిలోని బాలాజీ హిల్స్ కాలనీలోని పార్కు గోడ నిర్మాణ పనులను సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ శ్రీమతి కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పొరేటర్ పోగుల నర్సింహారెడ్డి,స్థానిక కార్పొరేటర్ భూక్యా సుమన్ లు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 21 వ డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారు ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వర్కు ఇన్స్పెక్టర్ లు, సూపర్వైజర్ లు, వార్డ్ ఆఫీసర్లు,డివిజన్ సీనియర్ నాయకులు,స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు, వివిధ కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు సంఖ్యలో పాల్గొన్నారు.

## దొంగ మల్లన్న ను దర్శించుకున్న మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమక్క

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి డిసెంబరు 17:** మేడిపల్లి మండలం రాగోజిపేట గ్రామంలో గత మూడు రోజుల నుండి ఎంతో అంగరంగ వైభవంగా దొంగ మల్లన్న బోనాలు జాతర జరుగుతుంది. ఈ బోనాల జాతర లో దేశాయి పేట గోవిందారం కాచారం వెంకట్రావు పేట బీమారం మన్నె గూడెం దమ్మన్న పేట తదితర గ్రామాల నుండి ప్రజలు మల్లన్న భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు చివరి రోజు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు మంగళవారం రోజు కరీంనగర్ మాజీ జడ్పి చైర్ పర్సన్ తుల ఉమ దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.స్వామి వారి కృపా కటాక్షాలు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాగోజీపేట తాజా మాజీ ఎంపీటీసీ చెన్నమనేని అజిత్ రావు, దేశాయి పేట మాజీ సర్పంచ్ రాజేందర్, లింగం పేట మాజీ సర్పంచ్ కంచి శంకర్, భీమారం మాజీ ఎంపిటిసి పల్లి అర్జున్ మన్నె గూడెం నుండి రాకేష్ రావు బండి ప్రదీప్ గంట మహేష్ రాగోజీపేట బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పిట్టల లక్ష్మి రాజం యూత్ అధ్యక్షుడు పింజారి శ్రీనివాస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు పింజారి శివకుమార్ దువాస నారాయణ కడతల వెంకటేష్ సుధాకర్ శ్రీనివాస్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## మేడి పల్లి లో జూనియర్ కళాశాల కోసం స్థల పరిశీలన చేసిన కాంగ్రెస్ నాయకులు

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి డిసెంబరు 17:** మేడిపల్లి మండల కేంద్రంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అవసరమగు స్థలం కోసం మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలోని స్థానిక నాయకులు స్థల పరిశీలన చేశారు. మండల కేంద్రంలో మండల పరిషత్తు కార్యాలయం వెనుక గల సుమారు రెండు ఎకరాల భూమి అనువైన స్థలంగా ఉంటుందని ఆ భూమిని కళాశాలకు కేటాయించాలని పరిశీలించారు. జూనియర్ కళాశాల కోసం భూమిని పరిశీలించిన వారిలో మాజీ ఎంపీపీ ఇజ్రాయిల్ మాజీ ఎంపీటీసీ దాసరి శంకర్ మాజీ సర్పంచ్ ఉరుమడ్ల నర్సయ్య ఉప సర్పంచ్ మార్గం నర్సారెడ్డి చేపూరి నాగరాజు మేడిపల్లి మాజీ ఎంపిటిసి దోనిపాల శంకర్ తదితరులు ఉన్నారు



## లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

**రైతులను విడుదల చేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు**



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి డిసెంబరు 17:** లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నిరసన తెలుపుతూ అడ్డ గూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం అందజేసిన అడ్డ గూడూరు బిఆర్ఎస్ నాయకులు. ఈ సందర్భంగా అడ్డ గూడూరు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం లో లగచర్ల గ్రామంలో ఫార్మా సిటీ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నుంచి కావాలని బలవంతంగా భూమి లాక్కోవడానికి ప్రయత్నం చేస్తే మా భూములు ఇవ్వమని తిరగబడడం తో రైతులపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా థర్డ్ డిగ్రీ ఉపయోగించి జైల్లో పెట్టడం నిరసిస్తూ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశామని అన్నారు. ఇప్పటికైనా రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య పూల పల్లి జనార్దన్ రెడ్డి నాగుల పల్లి దేవగిరి గజ్జెల్లి రవి గూడెపు పరమేష్, బాలెంల అరవింద్ మందుల కిరణ్ గూడెపు నరేష్ చిప్పలపల్లి నరేందర్ పయ్యావుల రమేష్ పరమేష్ నరేష్ బాబురావు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శిల్పారామంలో సందడిగా ఆల్ ఇండియా క్రాఫ్ట్ మేళా





**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి డిసెంబరు 17:** మాదాపూర్ లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ సందడిగా సాగుతుంది. మహిళలు ఆసక్తిగా చేనేత హస్తకళా ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నారు. శాంతి చంద్రిక వరవీణా మ్యూజిక్ అకాడమీ బృందం స్వరాంజలి అందరిని ఆకట్టుకుంది. చంద్రశేఖర్ షియాహ్యా బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో భాగంగా మంగళవారం గజవదన, షియావ్ అష్టకం, కామాక్షి స్తుతి, బాలగోపాలా తరంగం, చంద్రశేఖరం తక్కువేమి మనకు, మరకత మణిమయ అంశాలను ప్రదర్శించారు. ఐశ్వర్య భావన, మేఘన, హరిప్రియ హర్షిని, ప్రీతిక, శ్రీవిద్య, సౌమ్య, మనస్వి లు ప్రదర్శించారు.

## హుజూరాబాద్ పట్టణ బిజెపి పార్టీ బూత్ కమిటీల నియామకం



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి డిసెంబరు 17:** కాంగ్రెస్ ప్రభుత్వ 6 గ్యారెంటీ లు 66 హామీల అమలు పై ప్రతీ వాడలో ప్రతీ బూత్ లో ఉవ్వెత్తున ప్రజా ఉద్యమాలకు ప్రతి బీజేపీ కార్యకర్త స్వీకారం చుట్టాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు గంగి శెట్టి రాజు కోరారు హుజురాబాద్ ఎన్నికల పర్వ్ అధికారి దండు కొమరయ్య పర్యవేక్షణలో పట్టణ అధ్యక్షులు గంగి శెట్టి రాజు ఆధ్వర్యంలో 31,32,34, 37,38, 41, బిజెపి బూత్ అధ్యక్షులు వరుసగా రాజోరి సాయి తేజ, మునిగంటి నాగరాజు, బొల్లోజు వినయ్, ఆవుల సదయ్య, కాపర్తి అనిల్, ఈదులకంటి నరేందర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకొని వారిని శాలువాతో సత్కరించి నియామక పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, సెక్రటరీ నరాల రాజశేఖర్, దేశీ కాశయ్య, సబ్బని రమేష్, రావుల వేణు, గంట సంపత్, కొలిపాక వెంకటేష్, తేలుకుంట్ల శ్రీనివాస్, తాల్లపెల్లి దేవేంద్ర, పిఆర్ సి శ్రీనివాస్, కొత్త కొండ శంకర్, విక్రమ్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బ్యాడ్మింటన్ పోటీలో రెండవ స్థానంలో మల్లాపూర్ విద్యార్థి రేయాన్



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి డిసెంబర్ 17:** మల్లాపూర్ మండలంలోని వివి రావు పేట గ్రామానికి చెందిన రాయాన్ అనే విద్యార్థి జిల్లా స్థాయిలో జరిగిన బ్యాడ్మింటన్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఇందుకు గాను విద్యార్థి తల్లిదండ్రులు రంజాన్ జారినా లతో పాటు నర్సింగరావు స్పోర్ట్స్ క్లబ్ టీచర్ బిట్ల నరేష్ పోతూ గోపి శ్రీనివాస్ దశ రెడ్డి,కృష్ణ రెడ్డి మహేష్, పెంబి రవి శంకర్ శ్రీనివాస్ గ్రామ ప్రజలు అభినందించారు. అలాగే మల్లాపూర్ మండలం నుండి జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడల్లో విద్యార్థులు రాణించాలని ఆకాక్షించారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు -పారదర్శకంగా సాగుతున్న సర్వే

**మరిపెడ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ జాటోత్ సురేష్ నాయక్**



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి డిసెంబరు 17:** అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరుగుతుందని మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ జాటోత్ సురేష్ నాయక్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ లోని 14 వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సర్వే జిల్లా మైనార్టీ కమిటీ కార్యదర్శి ఎండీ అఫ్సర్ తో కలసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల కోసమే పని చేస్తుందని ఈ సర్వే పారదర్శకంగా కొనసాగుతుందని,నిజమైన పేదవారి కే ఇందిరమ్మ గృహాలు కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 14 వార్డు ఇంచార్జి ఆఫీసర్ ప్రభాకర్, జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి అఫ్సర్, సీనియర్ నాయకులు గంధసిరి వీరభద్ర, రెంటాల శీను,పడిదం రాధిక, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆజంజాహి మిల్లు కార్మికుల భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలి

**ఆక్రమణకు గురైన స్థలాన్ని సందర్శించిన ఎం సిపిఐ (యు) ప్రతినిధి బృందం**





**షణ్ముఖ వెలుగు వరంగల్ ప్రతినిధి డిసెంబరు 17:** ఆజం జాయి మిల్లు కార్మికులు కష్టపడి కొని కాపాడుకున్న విలువైన స్థలం చట్ట పరిధిలో ఉండగానే అధికార పార్టీ అండదండలతో భూకబ్జా కు పాల్పడి నిర్మాణాలకు శంకు స్థాపన చేపట్టడం అన్యాయమని ఎం సిపిఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఎం సిపిఐ (యు) ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఆజాంజాహి మిల్లు కార్మికుల స్థలం అక్రమంగా ఆక్రమించుకొని నిర్మాణాన్ని చేపట్టిన ప్రాంతాన్ని సందర్శించి పరిశీలన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ మిల్లు కార్మికులు చట్టపరంగా కొనుగోలు చేసిన భూమిలో చేపట్టిన పనులను తక్షణమే నిలిపివేసి భూ కబ్జాదారుల పై అలాగే వారికి అండగా నిలిచిన అధికార పార్టీ నాయకులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఆజాంజాహి మిల్లు కార్మికులు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి తలా కొంత తమ కష్టార్జితం తో డబ్బులను కూడ బెట్టుకుని తమ భవిష్యత్తు కోసం స్థలాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఆజాంజాహి మిల్లు మూతపడి ఉపాధి కోల్పోయిన పరిస్థితుల్లో తమ కుటుంబానికి అట్టి స్థలం తమకు ఎంతో భవిష్యత్తు నిస్తుందని ఆశతో ఉన్నారని కానీ అట్టి స్థలంపై కన్ను వేసిన భూ కబ్జా దారులు మేక వన్నె పులి లాగా కార్మికుల స్థలాన్ని కాజేయడానికి అన్ని విధాల ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రస్తుత ఉన్న కాంగ్రెస్ పార్టీల అండదండలతో ఆక్రమించుకొని నిర్మాణాన్ని చేపడుతున్నారని అట్టి భూమి పూజ ను అధికార పార్టీ నేత చేయడం ఇంతకంటే దుర్మార్గమైన చర్య ఉండదన్నారు. కార్మికుల శక్తిని తక్కువ అంచనా వేసి మేము ఏం చేసినా చెల్లుతుంది లే అనే అహంకారంతో ముందుకు వెళితే తగిన గుణపాఠం తప్పదని బాధితులకు అండగా వామపక్ష పార్టీలు ప్రజాస్వామిక వాదులు ప్రజా సంఘాలు ప్రజలు పోరాడుతారన్నారు. ఇప్పటికైనా అట్టి స్థలంలో నిర్మాణం చేపట్టకుండా చూడాలని అన్నారు. భూకబ్జా కు పాల్పడిన వ్యాపారిని కఠినంగా శిక్షించి కార్మికుల పక్షాన ప్రభుత్వ యంత్రాంగం నిలబడాలని అధికార పార్టీ నాయకులు తమ చిత్తశుద్ధిని నిరూపించుకుని కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నల్లా ప్రతాప్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా నగర నాయకులు ఎగ్గేని మల్లికార్జున్ ఐతమ్ నాగేష్ అప్పనపురి నర్సన్న రాయి ఐలయ్య నలివెల రవి తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలి

**టప్రా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్**



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి డిసెంబర్ 17:** పెన్షనర్స్ డే సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ హుజురాబాద్ అండ్ జమ్మికుంట శాఖల ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని స్థానిక సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్లో టప్రా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్దన్ అధ్యక్షతన పెన్షనర్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ గౌరవాధ్యక్షులు కట్ట నాగభూషణ చారి మాట్లాడుతూ పెన్షనర్స్ తమ పెన్షన్స్ రాజ్యాంగ బద్ధంగా పొందడానికి మూల కారకుడైన డిఎస్ నకార పెన్షనర్లకు ఆరాధ్య దైవం అని వారి సేవలు అజరామరం చిరస్మరణీయమని తెలుపుతూ పెన్షనర్స్ పితామహుడు డిఎస్ నకార సేవలను కొనియాడారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ పి ఎస్ మరియు సిపిఎస్ రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు అదేవిధంగా ఈపీఎఫ్ 95 సీఎం పిఎఫ్ 98 సింగరేణి ఉద్యోగులకు కనీస పెన్షన్ 15 వేల రూపాయలు పొందునట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ ట్రెజరర్ తిరుమలయ్య జమ్మికుంట శాఖ అధ్యక్షులు గరిగ చంద్రయ్య హుజురాబాద్ శాఖ అధ్యక్షులు చొల్లేటి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బొంగోని వెంకటయ్య, సయ్యద్ మునీరుద్దీన్ ఈ. రామస్వామి హుజురాబాద్ శాఖ ట్రెజరీ మండల వీరస్వామి, జమ్మికుంట శాఖ గౌరవ అధ్యక్షులు శీలం మల్లేశం సీనియర్ నాయకులు మారే పల్లి మొగిలయ్య ,మేక మల్ల సుధాకర్, పరాంకుశం సనత్ కుమార్, తాటి పాముల కనకయ్య, దొంత హరి కిషన్, గంగి శెట్టి సాంబయ్య, తాళ్ల పెల్లి రామకృష్ణ ,తౌటం శ్రీహరి, ఎం రవీందర్ ఎస్ సార భద్రస్వామి, గాజర్ల బుచ్చి రాజం, జక్కే లక్ష్మయ్య, ఓరెమ్ వీరయ్య జాన పట్ల కాంతయ్య మంతెన సుదర్శన్, కే రవీందర్ రెడ్డి వేల్పుల భాస్కర్, నల్ల రాజిరెడ్డి ,గూడూరి స్వామి, ఎస్ వెంకన్న ,ఎల్ రవీందర్ రెడ్డి వి వీరయ్య తదితరులు పాల్గొన్నారు

# దళారుల మాటలు నమ్మి ప్రభుత్వ భూములు కొనుగోళ్లు చేయవద్దు

**మేయర్ అజయ్ యాదవ్**

**రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి సర్వే**

**హద్దులు దాటితే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించిన మేయర్**





**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి డిసెంబరు 17:** బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబరు 63/26 నుండి 63/38 లలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని భవిష్యత్తులో ప్రజా అవసరాలకు అనుగుణంగా ఉపయోగించే ఉద్దేశం ఉందని కాబట్టి ఇట్టి స్థలంలో ఎవ్వరూ కూడా క్రయవిక్రయాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబరు 63/26 నుండి 63/38 లలో బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ అజయ్ యాదవ్, కమీషనర్ జీ.రామలింగం, మేడిపల్లి తహసీల్దారు హసీనా లతో కలిసి పర్యటించారు. అనంతరం మేడిపల్లి తహసీల్దారు, మేయర్ తోటకూర అజయ్ యాదవ్ లు మాట్లాడుతూ ప్రభుత్వ భూమి కొంత మంది స్వార్థ పరుల కారణంగా రోజు రోజుకు కుచించుకు పోతుందని ఇలా అయితే భవిష్యత్తులో బోడుప్పల్ కార్పొరేషన్ ప్రజలకు అవసరాలకు భూమి లేకుండా పోతుందని దానిని దృష్టిలో ఉంచుకుని ఎవ్వరూ కూడా దళారుల మాటలు నమ్మి ప్రభుత్వ భూమిలో ఏలాంటి కొనుగోళ్ళు చేయవద్దని తెలిపారు. అదే విధంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించామని భవిష్యత్తులో ఎవరైనా నిర్మాణాలు చేపడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## యువజన కాంగ్రెస్ నాయకులను సన్మానించిన డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి డిసెంబర్ 17 :**కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ మండల అధ్యక్షులను ఘనంగా సన్మానించారు తెలంగాణ వ్యాప్తంగా జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన సభ్యులకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్ ఎజిపి అడ్వకేట్ అబ్దుల్ హాఫిజ్ లు శాలువాతో సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామీణ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ ముందుండి పని చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎక్కువ మందిని గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఇల్లెందుల రాజు కంబ సురేష్ పుల్లూరి వెంకటేష్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మా కమిటీలను వెంటనే రద్దు చెయ్యాలి

**పార్టీలకతీతంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందించాలి**

**కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లను మాయం చేసిన మాజీ ముఖ్యమంత్రి**

**భారతీయ జనతా పార్టీ భీమ దేవరపల్లి మండల అధ్యక్షులు పైడి పెల్లి పృథ్వీరాజ్ గౌడ్**



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు డిసెంబరు 17:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇల్లు పార్టీల కతీతంగా నిష్పక్షపాతంగా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందించాలని భీమ దేవరపల్లి బిజెపి మండల అధ్యక్షులు పైడి పెల్లి పృథ్వీరాజ్ గౌడ్ డిమాండ్ చేశారు. భీమ దేవరపల్లి మండలంలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందాలని గత ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన పథకంలో బాగంగా తెలంగాణకు 2 లక్షల ఇళ్లను మంజూరు చేస్తే, కనీసం బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం వాటిని నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తామని, ఇందిరా గాంధీ జపం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఆవాస్ యోజన పథకం ఇళ్లను ఇందిరమ్మ ఇళ్లు గా నామకరణం చేయడానికి సిగ్గుండాలాన్నారు. ఇందిరమ్మ ఇల్లు అర్హులందరికీస్తామని ప్రకటించి , నేడు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ పేరిట రాజకీయ డ్రామాలు చేస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవారికి ఇల్లు అందించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేస్తున్నట్టు కనబడడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నిరుపేద అర్హులైన పేదలకు ఇండ్లు కలగానే మిగిలిపోయే పరిస్థితి కనబడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను రద్దు చేసి ప్రభుత్వ అధికారుల ఆధీనంలోనే అర్హులైన పేదలను గుర్తించి ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందించేలా చూడాలని భీమ దేవరపల్లి భారతీయ జనతా పార్టీ మండల శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు.

# కేటీఆర్ అరెస్టు కు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ !

**- కేటీఆర్ పై కేసు నమోదు చేసేందుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్**

**- దాదాపు కెటిఆర్ అరెస్టు ఖాయమయినట్లేనా ?**

**- రాష్ట్ర వ్యాప్తంగా కార్యకర్తలు నాయకులు నిరసనకు పిలుపులు**



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు డిసెంబరు 17:** ఫార్ములా ఈ-కార్ రేసులో బిగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ రేస్ లో భారీ అవినీతికి పాల్పడినట్లు ప్రభుత్వం నిర్ధారణకు వచ్చింది. ఈ క్రమంలోనే.. మాజీ మంత్రి, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు నోటీసులు ఇచ్చేందుకు అనుమతి కోరుతూ గవర్నర్ కు ఫైల్ పంపింది ప్రభుత్వం. తాజాగా ఆ ఫైల్ ను గవర్నర్ ఆమోదించినట్లు విశ్వసనీయ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. ఆ ఫైల్ ను గవర్నర్ కార్యాలయం.. రాష్ట్ర ప్రభుత్వానికి పంపించిందట ఈ-కార్ రేస్ లో నాటి ప్రభుత్వం ఉల్లంఘనలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఒప్పందానికి ముందే నిధులు చెల్లింపులు జరిపినట్లు ప్రభుత్వం గుర్తించింది. హెచ్ ఎం డి ఎ ఆర్బిఐ ల అనుమతి లేకుండానే రూ. 46 కోట్లు బదిలీ చేశారు. ఈ వ్యవహారంలో ఐఏఎస్ అరవింద్ కుమార్, అప్పటి చీఫ్ ఇంజనీర్, మాజీమంత్రి కేటీఆర్ పై కేసునమోదు చెయ్యడానికి ప్రభుత్వానికి ఏసీబీ లేఖ రాసింది. ఇద్దరు అధికారులపై విచారణ జరిపేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఎమ్మెల్యేగా ఉన్న కేటీఆర్ పై కేసు నమోదు చేసేందుకు అనుమతి కోరుతూ గవర్నర్‌కు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. దీనిని పరిశీలించిన గవర్నర్ న్యాయ సలహా అనంతరం అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. గవర్నర్ ఆమోదంతో ఫార్ములా ఈ-కార్ రేసు కేసు కొత్త మలుపు తిరగనుంది.ఇప్పటి వరకు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్న ఈ వ్యవహారం.. ఇప్పుడు ఆయన సమ్మతి తెలుపడం తో కీలక పరిణామాలు జరిగే అవకాశం కనిపిస్తోంది.

# వచ్చే ఏడాది బీజేపీకి కొత్త అధ్యక్షుడు..!
# ఎవరికి అవకాశం కల్పిస్తారో?



కొత్త ఏడాదిలో భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోనున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఇప్పటికే అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియను మొదలు పెట్టినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. ఈ ఎంపిక ప్రక్రియ వచ్చే ఏడాది ఫిబ్రవరికల్లా పూర్తి అవుతుందని పేర్కొన్నాయి.

పార్టీ రాజ్యాంగం ప్రకారం.. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియను ప్రారంభించే ముందు కనీసం సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే ప్రస్తుతం జరుగుతున్న సంస్థాగత ఎన్నికలు సజావుగా సాగుతున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. సగానికి పైగా రాష్ట్ర యూనిట్లలో పోలింగ్ ప్రక్రియ జనవరి మధ్య నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఫిబ్రవరి చివరికి జేపీ నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడు బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. కాగా, ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా ఉన్న విషయం తెలిసిందే. 2020లో ఆయన బీజేపీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. ఇక ఇటీవలే కేంద్రంలో ఎన్డీయే కూటమి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నడ్డాను కేంద్ర మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ జాతీయ అధ్యక్షుడితోపాటు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిగానూ వ్యవహరిస్తున్నారు. ఇక పార్టీ చీఫ్ పదవీకాలం మూడు సంవత్సరాలే. దీంతో ఇటీవలే ఆయన పదవీకాలం ముగిసింది. అయితే, 2024 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నడ్డా పదవీకాలాన్ని పొడిగించారు.

**బీజేపీ కొత్త అధ్యక్షుడు ఎవరు?**

మరోవైపు తదుపరి పార్టీ అధ్యక్షుడు ఎవరన్న దానిపై జోరుగా చర్చ నడుస్తున్నది. కేంద్ర మంత్రులుగా పనిచేస్తున్న వారిలోనే ఒకరికి జాతీయాధ్యక్షుడి బాధ్యతలు అప్పగిస్తారా..? లేక కొత్త వారిని తీసుకుంటారా..? అనే విషయంపై తీవ్రంగా చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో రేసులో పలువురి పేర్లు కూడా వినిపిస్తున్నాయి. మహారాష్ట్ర మాజీ మంత్రి, బీజేపీ జనరల్ సెక్రటరీ వినోద్ తావ్డే పేరు రేసులో ప్రధానంగా వినిస్తున్నది. బీఎల్ సంతోష్ తర్వాత పార్టీ జనరల్ సెక్రటరీల్లో అత్యంత ప్రభావవంతమైన నేతగా తావ్డేకు పేరున్నది. అలాగే తెలంగాణకు చెందిన కే లక్ష్మణ్ కూడా రేసులో ఉన్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ ఓబీసీ మోర్చా చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉన్నది. రేసులో సునీల్ బన్సల్ పేరు కూడా వినిపిస్తున్నది. ఆయన తెలంగాణ, బెంగాల్, ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జిగా ఉన్నారు. ఎంపీ ఓం మాథుర్ కూడా అధ్యక్ష రేసులో ఉన్నారు. మరోవైపు, పార్టీ తొలి మహిళా అధ్యక్షురాలిగా కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ నియమితులయ్యే అవకాశమున్నట్టు వార్తలు వస్తున్నాయి.

## ఢిల్లీలోని పలు పాఠశాలలకు బాంబు బెదిరింపులు.. వారంలో నాలుగోసారి



దేశ రాజధాని ఢిల్లీలో స్కూళ్లకు బాంబు బెదిరింపులు రావడం నిత్యకృత్యంగా మారింది. గత వారం రోజుల్లో ఏకంగా మూడుసార్లు ఢిల్లీ పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి బెదిరింపులు వచ్చాయి. మంగళవారం ఉదయం ఢిల్లీలోని కొన్ని పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. దక్షిణ ఢిల్లీలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్, నార్త్ వెస్ట్ ఢిల్లీలోని సరస్వతి విహార్‌లో గల ఓ పాఠశాలకు బెదిరింపులు వచ్చినట్లు చెప్పారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇ-మెయిల్ ద్వారా బెదిరింపులకు పాల్పడినట్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఆయా పాఠశాలల వద్దకు చేరుకొని విద్యార్థులను, సిబ్బందిని ఖాళీ చేయించారు. అనంతరం బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో పాఠశాలల ఆవరణలో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. పాఠశాలలకు నకిలీ బాంబు బెదిరింపులు రావటం వారంలో ఇది నాలుగోసారి. గత శుక్రవారం ఏకంగా 40 పాఠశాలలకు, శనివారం మరో ఆరు పాఠశాలలకు, అంతకు ముందు నగరంలోని పలు పాఠశాలలు ఇలాంటి బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. దక్షిణ ఢిల్లీలోని వసంత్ కుంజ్ ప్రాంతంలో తాను చదువుకుంటున్న స్కూల్‌కు ఈ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు పంపినందుకు ఓ విద్యార్థిని శనివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థికి కౌన్సెలింగ్ నిర్వహించి, అతడి తల్లిదండ్రులను హెచ్చరించారు. వరుస బెదిరింపులతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మరోవైపు బాంబు బెదిరింపులపై ఆప్ నాయకుడు అరవింద్ కేజ్రీవాల్ ఇటీవలే స్పందించారు. నగరంలో నెలకొన్న శాంతిభద్రతలపై ప్రజలంతా ఆందోళన చెందుతున్నారని, ఢిల్లీ నేరాలకు రాజధానిగా మారిందని విమర్శించారు.

## మరో విద్యార్థి మిస్సింగ్

**చాకచక్యంగా పట్టుకున్న మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి ఎస్ఐ కిరణ్ కుమార్ లు**

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి డిసెంబర్ 17:** వారం పది రోజుల్లోనే ఇద్దరు విద్యార్థుల మిస్సింగ్ ను కొన్ని గంటల్లోనే చాకచక్యంగా పట్టుకున్న మెట్ పల్లి పోలీసులు మొన్న విజ్ డం స్కూల్ నుండి పదవ తరగతి చదువుతున్న అమ్మాయి మిస్సింగ్ అయిన కొన్ని గంటల్లోనే ఆచూకీ తెలియడం జరిగింది మంగళవారం రోజున శ్రీ చక్ర స్కూల్ కు సంబంధించిన విద్యార్థి కనబడుట లేదు అని ఫిర్యాదు చేయడంతో మెట్ పల్లి పట్టణంలో కలకలం రేగింది పట్టణంలో ని ఆదర్శ నగర్ కాలనికి చెందిన నాంపల్లి లక్ష్మీనరసయ్య అను వ్యక్తి మా అబ్బాయి నాంపల్లి శ్రీమాన్ 17 సంవత్సరాలు గల అబ్బాయి కనబడుటలేదు అని మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని సీఐ నిరంజన్ రెడ్డి వెంటనే ఎస్సై కిరణ్ కుమార్ ను పోలీస్ సిబ్బందిని రెండు బృందాలుగా విభజించి ఒక బృందాన్ని జగిత్యాల వైపు ఒక బృందాన్ని నిజామాబాద్ వైపు పంపించి వెతుకుతున్న సమయంలో సిడి ఆర్ టెక్నాలజీని ఉపయోగించుకుని మిస్సింగ్ అయిన అ అబ్బాయిని పెద్దపల్లి దగ్గర కొలనూరు రైల్వే స్టేషన్ సమీపంలో ఆ అబ్బాయి ఉన్నాడు అని సమాచారంతో వెంటనే సిఐ నిరంజన్ రెడ్డి సమీపంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చి అక్కడ ఉన్నట్లు బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ శంకర్ అలర్ట్ చేయగా వెంటనే అబ్బాయిని పట్టుకోవడం జరిగింది మిస్సయిన అబ్బాయిని 10 గంటల లోపు పట్టుకున్న సీఐ నిరంజన్ రెడ్డిని ఎస్ఐ కిరణ్ కుమార్ ను మెట్ పల్లి పోలీసులను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు అలాగే ఆ అబ్బాయి తల్లిదండ్రులు ప్రజలు మెట్ పల్లి పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశారు

## ఎల్లారెడ్డి పేట అభివృద్ధి కి నిధులు కేటాయించండి

**మంత్రి పొన్నం ను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు**



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి డిసెంబరు 17:** మండల యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుచ్చి లింగు సంతోష్ గౌడ్ మంగళవారం బిసి, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను హైదరాబాద్ లో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎలారెడ్డిపేట లో చాలా అభివృద్ధి పనులు జరుగక పెండింగ్ లో ఉన్నాయని వాటి అభివృద్ధి కి 50 లక్షలు కేటాయించాలని మంత్రిని సంతోష్ గౌడ్ కోరారు. దీంతో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

## శ్రీ సరస్వతి గోవింద రాజుల సత్సంగ సదనాన్ని సందర్శించిన శ్రీ శివరాం కృష్ణ



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి డిసెంబరు 17:** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని సత్సంగ సదనం వ్యవస్థాపకులు శ్రీ సరస్వతి గోవిందరాజుల సదనాన్ని బృందావన్ రాధాకృష్ణ తపోవన ఆశ్రమ ట్రస్టు వ్యవస్థాపకులు శివరామకృష్ణ సందర్శించారు. సత్సంగ సదనం లోని గోవింద రాజు విగ్రహాన్ని దర్శించి పూజలు చేశారు. బృందావన్ లోని ఎల్లారెడ్డి పేట సత్సంగ సదనం అనుబంధంగా ఉన్న శ్రీ శ్రీ శ్రీ సరస్వతి గోవిందరాజులు నెలకొల్పిన ఆశ్రమంలో రాధే కృష్ణా, రాదే కృష్ణ అనే నామంతో నిత్యం కృష్ణ నామస్మరణం భజన కీర్తనలు నిర్వహిస్తూ శివరామకృష్ణ అనుబంధంగా అక్కడ పనిచేస్తున్నారు. అనంతరం రాధాకృష్ణ తపోవన్ ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి అ ఆశ్రమానికి శివరామకృష్ణ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యారు. బృందావన్ నుండి ఎల్లారెడ్డి పేట సత్సంగ సదనానికి శ్రీ శ్రీ శ్రీ సరస్వతి గోవిందరాజుల విగ్రహాన్ని దర్శించుకోవడానికి వచ్చిన సందర్భంగా సోమవారం సత్సంగ సదన అధ్యక్షులు శ్రీ బ్రహ్మచారి లక్ష్మారెడ్డి శివరామకృష్ణ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పేట సత్సంగ సదనం ప్రతినిధి ధ్యాప దేవయ్య, శివరామకృష్ణ శిష్య బృందం విఘ్నేశ్వర లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19న కాంగ్రెస్ ఎంపీలతో రాహుల్‌గాంధీ భేటీ

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ ఈ నెల 19న తమ పార్టీ ఎంపీలతో భేటీ కానున్నారు. పార్లమెంట్ హౌస్ అన్నెక్సేలో ఈ భేటీ జరగనుంది. వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు, రైతులకు కనీస మద్దతు ధర, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం తదితర అంశాలపై పార్లమెంటులో అనుసరిం చాల్సిన విధానంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఉభయసభల్లో వాయిదాల పర్వం కొనసాగుతున్నది. గౌతమ్ అదానీ అంశం, రైతులకు కనీస మద్దతు ధర తదితర అంశాలపై చర్చకు విపక్షాలు పట్టుబట్టడంతో సభలు వాయిదాపడుతూ వచ్చాయి. చివరకు ఈ నెల 13, 14 తేదీల్లో లోక్‌సభలో, ఈ నెల 16, 17 తేదీల్లో రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ జరిగింది. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పార్లమెంట్ ఉభయసభల్లో రాజ్యాంగంపై చర్చ జరిపారు. ఈ సందర్భంగా ఉభయసభల్లో వాడీవేడి చర్చ జరిగింది. రాజ్యాంగాన్ని దేశ పరిస్థితులకు అనుకూలంగా మార్చకుండా కాంగ్రెస్ పాలకులు వందలకొద్ది సవరణలు చేస్తూ వచ్చారని ప్రభుత్వం విమర్శించింది. దేశంలో కోసం ఇంతవరకు ఏమీ చేయని బీజేపీ మాకు రాజ్యాంగం గురించి పాఠాలు చెప్పడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఈ క్రమంలో ఈ నెల 19న రాహుల్‌గాంధీ కాంగ్రెస్ ఎంపీలతో భేటీ కానుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. రాజ్యాంగంపై చర్చ జరిగిన రెండు రోజులు మినహా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఇంతవరకు ఉభయసభలు సజావుగా సాగలేదు. ఇకముందైనా సభాకార్యకలాపాలు సజావుగా సాగుతాయా లేదా..? అనేది అనుమానంగా ఉన్నది.

## సావర్కర్‌ను కాంగ్రెస్ విమర్శించవద్దు

వీర సావర్కర్ కు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వాలని శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ థాకరే డిమాండ్ చేశారు. సావర్కర్ కు బీజేపీ భారతరత్న ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈ అంశాన్ని బీజేపీ పరిశీలించకపోతే సావర్కర్ గురించి మాట్లాడే హక్కు ఆ పార్టీకి లేనట్టేనని చెప్పారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com